మెడిసిన్ విద్యార్థికి ఆర్థిక సహాయం

విద్యార్థిని కుటుంబానికి చెక్కు అందిస్తున్న మంత్రి అజయ్‌కుమార్, దాత రాంప్రసాద్

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 3: నీట్ ప్రవేశ పరీక్షలో సత్తా చాటి ఎంబీబీఎస్ సీటు సాధించింది ఖమ్మం నగరంలో 8వ డివిజన్‌లోని గోపాలపురానికి చెందిన విద్యార్థిని సూరారపు పూజిత. సీటు సాధించినప్పటికీ చదివే స్థోమత లేకపోవడంతో వారి పేదరికాన్ని గుర్తించి అభ్యాసన సీబీఎస్ఈ స్కూల్ చైర్మన్ గొల్లపూడి రాంప్రసాద్ అండగా నిలిచారు. 5 సంవత్సరాల విద్య పూర్తి అయ్యే వరకు ఖర్చులు ఏర్పాటు చేస్తామని భరోసా కల్పించారు. దానిలో భాగంగా గత సంవత్సరం మొదటి సంవత్సరం ఫీజుకు సంబంధించి చెక్‌ను అందించగా, తాజాగా ద్వితీయ సంవత్సనికి అవసరమయ్యే చదువు ఖర్చుల నిమిత్తం రూ.1.20 లక్షలను శుక్రవారం మంత్రి అజయ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. పేదరికంలో పుట్టి ఆర్థిక స్థితిగతులలో వెనుకబడి ఉన్న తల్లిదండ్రుల కన్నీటి కష్టాలను దిగమింగుకొని చదవాలని, తల్లి కలను నెరవేర్చి ప్రజలకు వైద్యసేవలు అందించాలని మంత్రి ఆకాంక్షించారు. విద్యార్థినికి సహాయం చేస్తున్న గొల్లపూడి రాంప్రసాద్‌ను మంత్రి అభినందించారు.

ఎస్‌బీఐటీలో కెరియర్ గైడెన్స్‌పై శిక్షణ

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 3: నగరంలోని ఎస్‌బీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో కెరియర్ గైడెన్స్‌పై శిక్షణ ఇచ్చారు. పరిశ్రమలలో ఉద్యోగాల కోసం ఎలా సన్నద్ధం కావాలో, వ్యాపార నైపుణ్యాలు ఎలా పెంపొందించుకోవాలో మేనేజర్ బాలు ప్రవరాఖ్య వివరించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, కరస్పాండెంట్ డాక్టర్ జీ ధాత్రి, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం సిటీ, నవంబర్ 3: ఖమ్మంలోని ఎంపీహెచ్‌డబ్ల్యూ (ఎఫ్) ట్రైనింగ్ స్కూల్‌లో ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ బీ మాలతి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్ తత్సమాన కోర్సు కలిగిన మహిళా అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు గడువు పెంచామని, తక్షణమే దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. అప్లికేషన్ కోసం htpp://efw.tg.in వెబ్‌సైట్ నుంచి దరఖాస్తులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. వివరాలకు ఖమ్మం ఆసుపత్రిలోని ప్రభుత్వ ఎంపీహెచ్‌డబ్ల్యూ (ఎఫ్) ట్రైనింగ్ స్కూల్ కార్యాలయంలో సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు.

ఇంటర్ అడ్మిషన్లకు గడువు పొడిగింపు

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 3: ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, రెండో సంవత్సరంలో అడ్మిషన్లు పొందడానికి ఈ నెల 10వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి రవిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలస్య రుసుం రూ.2వేల ఫీజుతో అన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలలో, ఎటువంటి రుసుం లేకుండా ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్లు తీసుకోవచ్చన్నారు.

టెన్త్ పరీక్ష ఫీజు షెడ్యూల్ విడుదల

పదో తరగతి మార్చి-2024లో జరగబోయే పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు సంబంధించిన పరీక్ష ఫీజు షెడ్యూల్ విడుదలైనట్లు డీఈవో సోమశేఖరశర్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెగ్యూలర్‌తో పాటు సప్లిమెంటరీ విద్యార్థులు పరీక్ష రుసుం చెల్లించవచ్చని పేర్కొన్నారు. ఈ నెల 17 వరకు, రూ.50 రుసుంతో డిసెంబర్ 1 వరకు, రూ.200 రుసుంతో డిసెంబర్ 11 వరకు, రూ.500 రుసుంతో డిసెంబర్ 20 వరకు చెల్లించేందుకు అవకాశం ఉందన్నారు.

ఖమ్మం చేరుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు

వ్యయ పరిశీలకులు రాజీవ్‌కుమార్ సింగ్‌కు స్వాగతం పలుకుతున్న కలెక్టర్

మామిళ్లగూడెం, నవంబర్ 3: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాపరిధిలోని ఐదు నియోజకవర్గాలకు ఎన్నికల కమిషన్ నియమించిన ఇద్దరు ఎన్నికల వ్యయ పరిశీలకులు జిల్లాకు చేరుకున్నారు. వారికి కలెక్టర్ వీపీ గౌతమ్, అదనపు ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ స్వాగతం పాలికారు. ఖమ్మం, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గాలకు కునాల్‌కుమార్, మధిర, వైరా, సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గాలకు రాజీవ్ కుమార్ సింగ్‌ను నియమితులయ్యారు. శుక్రవారం ఈ మేరకు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి.గౌతమ్‌తో కలిసి ఎన్నికల వ్యయ పరిశీలకులు నిఘా బృందాలు, అకౌంటింగ్ బృందాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ.. అభ్యర్థులు ఒక్కొక్కరూ ఎన్నికల్లో రూ. 40 లక్షల వరకు ఖర్చు పెట్టవచ్చన్నారు. అనంతరం కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ (ఫిర్యాదు పర్యవేక్షణ కేంద్రాన్ని) ఎన్నికల పరిశీలకులు పరిశీలించారు. వారి వెంట అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, వ్యయ పరిశీలన జిల్లా నోడల్ అధికారిణి, జిల్లా సహకార అధికారి విజయకుమారి, జడ్పీ సీఈవో అప్పారావు, డీఆర్డీవో విద్యాచందన, ఐటీ నోడల్ అధికారి సాయికుమార్ ఉన్నారు.

ప్రజలు వద్దు అన్నా.. తుమ్మలకు బుద్ధి రాలేదు

ప్రజలు ఇంటికి పంపిస్తే మళ్లీ పోర్లు దండాలు పెడుతున్నావు

తుమ్మలపై నిప్పులు చెరిగిన మంత్రి, ఖమ్మం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అజయ్‌కుమార్

ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అజయ్‌కుమార్

ఖమ్మం, నవంబర్ 3: తుమ్మల నాగేశ్వరరావును ఖమ్మం, పాలేరు ప్రజలు వద్దు అని ఇంటికి పంపించినా.. ఇంకా ఏ మొహం పెట్టుకుని మళ్లీ ప్రజలకు పోర్లు దండాలు పెడుతూ తిరుగుతున్నారో అర్థం కావట్లేదని ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి అజయ్‌కుమార్ ధ్వజమెత్తారు. నగరంలో 24, 27వ డివిజన్లలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం నగరం 24వ డివిజన్ శాంతినగర్ నందు మాజీ గవర్నమెంట్ ఉద్యోగి నరసింహారావు, వారి కుమార్తె నిరోషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఖమ్మం నగరం 27వ డివిజన్ రత్న గార్డెన్స్ నందు ఆర్యవైశ్య చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం నాయకులు మిట్టపల్లి రవి అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో అజయ్‌కుమార్ మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థిని ఇప్పటికే ప్రజలు ఛీ.. అన్నా మళ్లీ ఇంకా ఏ మొహం పెట్టుకుని ఇక్కడ ప్రజలకు పోర్లు దండాలు పెడుతూ తిరుగుతున్నారో అర్థం కావడం లేదన్నారు. మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి, వర్తక సంఘం అధ్యక్ష, కార్యదర్శి చిన్ని కృష్ణరావు, మెంతుల శ్రీశైలం, వేములపల్లి వెంకన్న, కార్పొరేటర్ మగ్బూల్, ఎన్నికల సమన్వయకర్త సభ్యులు పల్లా రాజశేఖర్, పారా నాగేశ్వరరావు, అమరగాని వెంకన్న, వరద నరసింహారావు, రెహమాన్, తాజ్‌ఉద్దీన్, రామారావు, యర్రా అప్పారావు, పత్తిపాక అప్పారావు, శ్రీదేవి, రజినీ, అరుణ, మాధవి, ఇందిరా తదితరులు ఉన్నారు.

బేగ్‌ను రాజకీయ హత్య చేసిన తుమ్మల 53వ డివిజన్ ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ

బేగ్‌ను పావుగా వాడుకుని రాజకీయ హత్య చేసిన ఘనుడు తుమ్మల అని మంత్రి, ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం నగరం 53వ డివిజన్ లో స్వర్గీయ బుడెన్ బేగ్ కుమారుడు ప్రముఖ వైద్యుడు నియాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం క్యాంప్‌లోని వారి నివాసంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో అజయ్‌కుమార్ పాల్గొని ప్రసంగించారు. బేగ్ రాజకీయ జీవితం చిధ్రం చేసిన గోముఖ వ్యాగ్రం తుమ్మల అన్నారు. తుమ్మల తన రాజకీయంలో తను ఎదిగితే చాలు.. అన్న స్వార్థం తప్ప, వేరే ఏ అవకాశం ఇంకొకరికి ఇవ్వలేదన్నారు. కేవలం రాజకీయం కోసమే ఇదంతా చేస్తున్నాడు తప్ప ప్రజలపై ప్రేమతో కాదు.. అని ఇప్పటికైనా ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, డీసీసీబీ చైర్మన్ నాగభూషణం, కార్పొరేటర్ మగ్బూల్, జహీర్ ఆలీ, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖమర్, షౌకత్ అలీ, తాజ్ ఉద్దీన్, తిరుమలరావు, వెంకటరమణ, సుబ్బరావు, జగ్గారావు, సలీం, చంద్రకని శ్రీనివాస్, రవి, మురళీ, వీరబాబు, లక్ష్మణ, అబ్బాస్ ఉన్నారు.

మజీద్‌లో ప్రత్యేక ప్రార్థనల్లో పువ్వాడ

ఖమ్మం నగరంలోని 42వ డివిజన్ మజీద్-ఏ-మక్కాలోని మజీద్ నందు శుక్రవారం మంత్రి, బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి అజయ్‌కుమార్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. మజీద్ ఏ మక్కా నందు తాజుద్దీన్, అబ్దుల్ ముజాయిద్, తౌసిఫ్, షంషిద్దీన్, ఫిరోజ్, సమి, అఫ్సర్ తదితరులు ఉన్నారు.

సీఎం కేసీఆర్ సభకు వేలాదిగా తరలిరావాలి

మాట్లాడుతున్న ఆర్‌జేసీ కృష్ణ, తదితరులు

2వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

17వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం

ఖమ్మం, నవంబర్ 3: సీఎం కేసీఆర్ ఈ నెల 5వ తేదీన ఖమ్మం, కొత్తగూడెం పట్టణాల్లో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభలకు వేలాది సంఖ్యలో ప్రజలు హాజరుకావాలని, తద్వారా ప్రజా సంక్షేమ ప్రభుత్వాన్ని దీవించి బీఆర్ఎస్ అభ్యర్థులకు ఘన విజయాన్ని అందించాలని బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల సమన్వయకర్త, కమిటీ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ అన్నారు. శుక్రవారం ఖమ్మంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పాలేరు, సత్తుపల్లి, ఇల్లెందులో నిర్వహించిన సభలకు ప్రజలు వేలాదిగా తరలివచ్చారని, సీఎం కేసీఆర్ ప్రసంగానికి ప్రజల నుంచి విశేష స్పందన ఉందన్నారు. ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలంలో మౌలిక సదుపాయాలని కల్పించారని, మండలంగా ఏర్పాటు చేసుకుని అన్ని సౌకర్యాలు కల్పించుకున్నామని అన్నారు. కమిటీ సభ్యులు చింత నిప్పు కృష్ణ చైతన్య, పల్లా రాజశేఖర్, ఆకుల మూర్తి, డోకుపర్తి సుబ్బారావు, పులిపాటి ప్రసాద్ పాల్గొన్నారు.

అభివృద్ధికే ఓటు వేయాలి

రఘునాథపాలెం, నవంబర్ 3: బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ఖమ్మం అభివృద్ధి చెందిందని, అభివృద్ధి సాధించాలంటే మళ్లీ బీఆర్ఎస్‌కే పట్టం కట్టాలని ఆ పార్టీ నేతలు డివిజన్ ప్రజలను కోరుతున్నారు. బీఆర్ఎస్ పథకాలు పునరావృతం కావాలంటే 'కారు' గుర్తుకే ఓటెయ్యాలని కోరారు. ఈ మేరకు శుక్రవారం 2వ డివిజన్ పరిధిలో చిలుమూరు కోటేశ్వరరావు, కుర్రా మాధవరావు, మేడబోయిన ఉపేందర్, అనీల్, శంకర్ తదితరులు అజయ్‌కుమార్ గెలుపు కోరుతూ విస్తృత ప్రచారం చేశారు.

పువ్వాడ గెలుపును కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం

ఖమ్మం, నవంబర్ 3: బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో శుక్రవారం బీఆర్ఎస్ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి పువ్వాడ ఆధ్వర్యంలో ఖమ్మంలో జరిగిన అభివృద్ధిని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం చేస్తున్నారు. 17వ డివిజన్ శ్రీనివాసనగర్‌లో బీఆర్ఎస్ నాయకులు వడ్డెల్లి లెనిన్‌చౌదరి, ధనాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. గద్దర్ నర్సయ్య, ఉమాపతి, వంశీ, శ్రీనివాస్, వినయ్, సందీప్, విష్ణు, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రీడా పోటీల ఎంపికలు

ఖమ్మం సిటీ, నవంబర్ 3: ఉమ్మడి ఖమ్మం జిల్లా పాఠశాల అండర్-17 బాల,బాలికల హ్యాండ్‌బాల్, అండర్-14, అండర్-17 టేబుల్ టెన్నీస్, వెయిట్ లిఫ్టింగ్ జట్ల ఎంపికలు శుక్రవారం నగరంలోని పటేల్ స్టేడియంలో జరిగాయి. జిల్లా నలుమూలల నుంచి 180 మంది క్రీడాకారులు హాజరవ్వగా జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ ఎంపికలను ప్రారంభించారు. మొత్తం క్రీడాకారుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని జనగామలో జరిగే హ్యాండ్‌బాల్ పోటీలకు పంపనున్నారు.

అండర్-17 హ్యాండ్‌బాల్ పోటీల్లో : ఉషశ్రీనేహా, సంధ్య, అక్షర, దాత్రి, అస్మిత, సాత్విక, ఉమారాణి, సిందు, పూజిత, మహేశ్వరి, మార్గశ్రీ.

అండర్-17 హ్యాండ్‌బాల్ పోటీల్లో రాణించిన బాలురు:- వీఎన్ దీపక్, శివకుమార్, విగ్నేష్, లక్ష్మణ రావు, తరుణ్, అబ్దుల్ హమీద్, ఫినోహాస్, అభిషేక్, భార్గవ్, అఖిల్, వంశీమోహన్, సంజీవ్, ఇమ్రాన్, అజయ్, ప్రదీప్, రామ్‌చరణ్.

వెయిట్‌లిఫ్టింగ్ అండర్-17 పోటీల్లో రాణించిన బాలికలు:- పల్లవి, తనుశ్రీ, బిందుభార్గవి, వర్షిత, ప్రసన్న, అనుష్క, సాత్విక, మోహన, శ్రీవిద్య, భువనేశ్వరి.

వెయిట్‌లిఫ్టింగ్ అండర్-17 పోటీల్లో రాణించిన బాలురు:- సాయి విశాక్, శ్రీకాంత్, శ్యామ్, తరుణ్ జోష్, ఉదయ్, వంశీ శరత్‌చంద్ర, చేతన్, భరత్, గోపి.

టేబుల్ టెన్నీస్ అండర్- 14, 17 పోటీల్లో రాణించిన బాలికలు:-సీహెచ్ శరణ్య, స్పందన, చంద్ర, శివాని, వర్షిత, సంగీత, ధరణి, చంద్రిక, సిరి, నవ్య, జాహ్నవి.

టేబుల్ టెన్నీస్ అండర్-14, 17 పోటీల్లో రాణించిన బాలురు:- పీ జ్వలిత్, జీ చార్విన్, ఏ ఉజ్వల్, కే హితేశ్, ఈ హరి, పీ మోహనకృష్ణ, టీ గోపీచంద్, ఎస్ రాధాకృష్ణ సాయి, ఎస్‌కే ఖలీల్‌పాషా, ఎస్‌కే ఫజల్.

30 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక

కండువా కప్పి ఆహ్వానిస్తున్న మద్దినేని

రఘునాథపాలెం, నవంబర్ 3: రఘునాథనాలెంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 30 కుటుంబాలు శుక్రవారం ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్దినేని వెంకటరమణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరాయి. పార్టీలో చేరిన వారికి వెంకటరమణ గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఉపసర్పంచ్ కుందే సాహెబ్, వెంకటయ్య, వెంకటేశ్వర్లు, బుచ్చయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.